క్లుప్తంగా

బీటెక్ ఫలితాల్లో ప్రతిభ

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బీటెక్ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఉటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. వివిధ బ్రాంచ్‌ల్లో పోలోజు విజయలక్ష్మి 9.85, శీలం సౌమ్య 9.30, ఇమ్మనబోయిన సాత్విక 9.05, తోకల ఝాన్సీ 9.0 ఎస్‌జీపీఏ సాధించగా, షేక్ రెహమాన్, తాళ్లూరి నాగశ్రీ 8.98, కామినేని దీపానివేద 8.90, ఒరుగంటి సద్వర్షిణి, మాగంటి కూజిత 8.75, బొగ్గం శ్రీవాహిని 8.2, కాకా నాగేశ్వరి 7.35 ఎస్‌జీపీఏ సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను ఎంపీ, కళాశాల చైర్మన్ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విదతో పాటు సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు షేక్ మీరాసాహెబ్, కె.రామకృష్ణ ప్రసాద్ బుధవారం అభినందించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

కల్లూరురూరల్: గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బుధవారం కార్మికులు ధర్నా నిర్వహించారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజశేఖర్, వేము రాంబాబు, దామాల దాయకర్, శేషగిరిరావు, అరెగల బసవయ్య, ఏలూరి శ్రీను, కోలా వెంకట్, నరసయ్య, జమలమ్మ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

ముదిగొండ: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని కోరుతూ ముదిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. మండల నాయకులు బట్టు రాజు, ఇరుకు నాగేశ్వరరావు, దామోదర్, భద్రయ్య, సతీశ్, వెంకయ్య, లింగయ్య పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

వేంసూరు: మండలంలోని లక్ష్మీనారాయణపురంలో కొలువుదీరిన శ్రీ సత్య అభయ ఆంజనేయ స్వామి ఆలయ 19వ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణాహుతి, హనుమాన్ చాలీసా పారాయణం, హనుమత్ కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఆ జీఓ రద్దు చేయాలి

కొణిజర్ల: ఆశ్రమ పాఠశాలల్లో రోజువారీ (డైలీ వేజ్)గా పనిచేస్తున్న కార్మికుల పొట్టగొట్టే జీఓ నంబర్–46ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డైలీ వేజ్ వర్కర్లను పర్మనెంట్ చేయాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బస్వాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో మూడు రోజులుగా సమ్మెలో ఉన్న కార్మికులకు ఆ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి కృష్ణ, అన్నారపు వెంకటేశ్వర్లు, యరమల మాధవరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా చంద్రపట్నం

ముదిగొండ: మండలంలోని కమలాపురంలో ఆరు రోజులుగా జరుగుతున్న అంకమ్మ జాతర బుధవారం ముగిసింది. చివరిరోజు చంద్రపట్నం, అమ్మవారి దీవెన బండారు వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. కమలాపురం, అయ్యగారిపల్లి గ్రామాలకు చెందిన భక్తులు అంకమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు.

సేవలు వినియోగించుకోవాలి

చింతకాని: పాక్షిక పక్షవాతం, శారీరక అంగవైకల్యం కలిగిన పిల్లలకు అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని ఫిజియోథెరపిస్ట్ వల్లూరి వసంత సూచించారు. మండలంలోని లచ్చగూడెం పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు బుధవారం ఫిజియోథెరపీ సేవలు అందించారు. ఐఈఆర్పీలు కేఎస్. కృష్ణారావు, భూక్యా దస్లీ, ఉపాధ్యాయుడు నరేశ్‌తో పాటు గూని రమాదేవి, మనోహరి, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

స్వరాజ్యం పాత్ర గొప్పది..

కొణిజర్ల: తెలంగాణ ఏర్పాటులో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పాత్ర మరువలేనదని సీపీఎం వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా నాయకుడు తాళ్లపల్లి కృష్ణ తెలిపారు. మల్లు స్వరాజ్యం మూడో వర్ధంతి సభ బుధవారం కొణిజర్ల సీపీఎం కార్యాలయంలో నిర్వహించగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, తాళ్లపల్లి విజయ, పద్మ తిలకం, తాతా పద్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మధిర: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో తర్ఫీదు పొందడం ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం పెంపొందుతుందని స్పోర్ట్స్ మెటీరియల్ వెరిఫికేషన్ మండల ఇన్‌చార్జ్ వై.చిన్ని తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో కొనుగోలు చేసిన క్రీడా సామగ్రిని బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం మర్రి కృష్ణయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరతరాల ఎదురుచూపు

అప్‌గ్రేడ్‌కు నోచుకోని బోనకల్ పీహెచ్‌సీ

- మధ్యాహ్నం వరకే వైద్య సేవలు
- అత్యవసర వైద్యానికి ప్రైవేట్‌కు పరుగులు
- ఎర్రుపాలెం, ముదిగొండకు ఇటీవల 50 పడకలు మంజూరు



బోనకల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

బోనకల్: మధిర నియోజకవర్గానికి ప్రధాన కేంద్రంగా ఉన్న బోనకల్ పీహెచ్‌సీకి 50 పడకల దవాఖాన కలగానే మిగిలింది. జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ కనీసం 24 గంటలు వైద్య సేవలు అందించేలా అప్‌గ్రేడ్ చేయకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీయాల్సిన దుస్థితి దాపురించింది. ఈ పీహెచ్‌సీ పరిధిలోనే 2016లో అత్యధిక డెంగీ కేసులు నమోదై.. 23 మంది మృతిచెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆ సమయాన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి బోనకల్ పీహెచ్‌సీని సందర్శించిన క్రమంలో 30 పడకల ఆస్పత్రిగా మార్చుతామని హామీ ఇచ్చినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. మధిర ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మండల ప్రజలు 50 పడకల ఆస్పత్రిగా మార్చాలని వినతిపత్రాలు అందజేశారు.

బోనకల్‌కు మొండిచేయి..

మధిర నియోజకవర్గంలో ముదిగొండ, ఎర్రుపాలెం మండలాల్లోని ఆస్పత్రులను 50 పడకలుగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీఓ జారీ చేసింది. కానీ, బోనకల్ మండలానికి మాత్రం మొండిచేయి చూపింది. ఖమ్మానికి అనుకొని ఉన్న ముదిగొండ మండలానికి 50 పడకల ఆస్పత్రి మంజూరు చేసి, 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న బోనకల్‌కు మంజూరు చేయకపోవడంతో మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో లేక, సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో అత్యవసర సమయాల్లో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు. కేవలం ఆరు పడకలకే పరిమితమైన బోనకల్ పీహెచ్‌సీలో ఒకే ఒక్క డాక్టర్ విధులు నిర్వర్తిస్తుండగా 12 గంటలు మాత్రమే వైద్య సేవలు అందుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం..



బోనకల్ పీహెచ్‌సీలో ఉన్న ఒకే డాక్టర్ కేవలం 12 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. దీంతో అత్యవసర సమయాల్లో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించడం లేదా ఖమ్మం వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పాము కాటు, పాయిజన్ తీసుకున్న కేసులు, డెలివరీ కేసులు వచ్చినప్పుడు మా బాధలు వర్ణనాతీతంగా మారాయి.

–కోసూరి కృష్ణయ్య, బోనకల్

50 పడకల ఆస్పత్రిగా మార్చాలి..



బోనకల్ పీహెచ్‌సీని గతంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీ మేరకు 50 పడకల ఆస్పత్రిగా మార్చాలి. మండల కేంద్రానికి 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న పీహెచ్‌సీలో సరైన వసతులు లేక వైద్య సేవలు అందడం లేదు. దీంతో మా ఊరి నుంచి ఖమ్మానికి 50 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆస్పత్రి స్థాయిని పెంచాలి.

–యంగల ఆనందరావు, కలకోట

దివ్యాంగులకు అండగా ఆర్టీసీ



బస్‌పాస్‌లు అందిస్తున్న డీఎం రాజ్యలక్ష్మి

కల్లూరురూరల్: దివ్యాంగులకు అండగా ఆర్టీసీ సేవలు కొనసాగుతున్నాయని సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. కల్లూరు మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో ఏఎంసీ డైరెక్టర్ లింగబోయిన పుల్లారావు ఆర్థిక సాయంతో దివ్యాంగులకు బస్‌పాస్‌లను పంపిణీ చేసి, మాట్లాడారు. అర్హులైన దివ్యాంగులు 50 శాతం రాయితీతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లోనే క్యాంపులు ఏర్పాటు చేసి దాతల ఆర్థిక సాయంతో బస్‌పాస్‌లను అందిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా చంద్రుపట్లలో 61 మందికి బస్‌బాస్‌లను అందించారు. కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ ఆనందరావు, సిబ్బంది కంచి శాంసన్, గ్రామస్తులు నర్సింహారావు, చప్పిడి నర్సింహారావు, గోసు కృష్ణారావు, పరగడుపు బాబూరావు, కె.యాదాద్రి, పి.వెంకటేశ్వర్లు, భరత్‌రాజా, జగదీశ్, ఎల్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం



ముదిగొండ: పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ముదిగొండ: అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించటంతో ముదిగొండలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్‌బాబు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు పల్లపాటి కృష్ణ, నాయకులు కందిమళ్ల వీరబాబు, పసుపులేటి దేవేంద్రం, మందరపు నాగేశ్వరరావు, బిచ్చాల భిక్షం, వల్లూరి భద్రారెడ్డి, బాబు రాంరెడ్డి, ఎండీ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో..

తల్లాడ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును, ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమోదించడంపై బుధవారం తల్లాడ రింగ్‌రోడ్డు సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, బొడ్డు వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులు అందుకున్న వారితో కాంగ్రెస్ నాయకులు

చింతకాని: మండలంలోని మత్కేపల్లిలో పలువురికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. గ్రామానికి చెందిన బండి స్వాతి, పుష్పలత, పగడాల బాబూరావు, శ్రీను, పుల్లమ్మ, కాటికాల గోపి, రాజోలు పార్వతి, తిరుపతి గోవిందమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సిఫారసుతో రూ.2.56 లక్షల విలువైన చెక్కులు మంజూరయ్యాయని నాయకులు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున్, కంచం కోటేశ్వరరావు, బొల్లకొండ రామారావు, నర్సింశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యాన సంబరాలు



కారేపల్లి: నినాదాలు చేస్తున్న నాయకులు



ఎర్రుపాలెం: కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఏన్కూరు: ఎస్సీల వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన నేపథ్యాన ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కేంద్రంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయగా, నాయకులు యంగళ నరేశ్, దామెర్ల వీరయ్య, పూర్ణకంటి నాగరాజు, భాగం రమేశ్, గోపి, రాజ్‌కుమార్, మనోహర్ పాల్గొన్నారు.

పలు మండలాల్లో..

కారేపల్లి/ఎర్రుపాలెం/సత్తుపల్లిటౌన్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంతో సింగరేణి మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కారేపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదెర్ల రాములు మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ 30 ఏళ్లుగా చేపట్టిన ఉద్యమ ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారని తెలిపారు. ఆదెర్ల అంజయ్య, ఆదెర్ల శంకర్, నాగేంద్రబాబు, రాయల శ్రీనివాసరావు, కెసగాని బాలకృష్ణ, ఆదెర్ల నాగరాజు, వినయ్, ఆదెర్ల రమణ, అరుణ, వడ్లకొండ సాంబ, గిట్టగనుపుల సాంబ, ఆదెర్ల గౌతమ్, కొమ్ము జ్ఞానయ్య, కళ్యాణ్, ఉపేందర్, వీరయ్య పాల్గొన్నారు. కాగా, ఎర్రుపాలెం, సత్తుపల్లిలో కూడా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.

‘డబుల్’ ఇళ్లలో ప్రాధాన్యత ఇవ్వాలి

కొణిజర్ల/ఖమ్మంసహకారనగర్: జిల్లాలోని వివిధ మండలాల్లో నిర్మాణం పూర్తయిన ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఆయా మండలాల జర్నలిస్టులకు కేటాయించాలని టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కోరారు. కొణిజర్ల మండలం తనికెళ్ల జెడ్పీహెచ్ఎస్‌కు వచ్చిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వారు బుధవారం వినతిపత్రం అందజేశారు. కాగా, తమ వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

పుస్తకాల వితరణ

వేంసూరు: మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి గొర్ల ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.15 వేల విలువ గల పుస్తకాలను వితరణగా అందించారు. శ్రీలత, సతీశ్‌రెడ్డి, సత్యవతి, శ్రీకాంత్, ఉషా పాల్గొన్నారు.

కొత్త ఓటర్లకూ అవకాశం..



అఖిలపక్ష పార్టీల నాయకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ కేవీ శ్రీనివాస్

వైరా: భారత ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం ప్రతి 3 నెలలకోసారి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తహసీల్దార్ కేవీ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అఖిల పక్ష పార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గవ్యాప్తంగా కొత్తగా 812 మంది ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. కొత్త ఓట్లపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న రాజకీయ పార్టీల నాయకులు స్థానిక బీఎల్‌ఓకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

‘చలో అసెంబ్లీ’ని జయప్రదం చేయండి



వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

సత్తుపల్లిరూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26వ తేదీన చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ కోరారు. బుధవారం సత్తుపల్లి ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి.. అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 54 వేల మంది కార్మికులు అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని, వారి సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించడం లేదన్నారు. కార్యక్రమంలో వెంకటమ్మ, రహిమున్నీసా, సత్యవతి, నాగలక్ష్మి, సుజాత, వెంకటలక్ష్మి, పంతంగి సుశీల, శ్యామల, నాగేశ్వరమ్మ, కోటమ్మ, కృష్ణవేణి, కనకదుర్గ, తెలగారపు రామారావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ యోగీశ్వరరావు, ప్రిన్సిపాల్ గోపి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డేస్కాలర్స్‌కు అమలుచేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ యోగీశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపి, విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. కళాశాల సీపీడీసీ, అధ్యాపకుల ఆధ్వర్యాన రోజుకు 100 మంది విద్యార్థులకు భోజనం సమకూరుస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మధ్యాహ్న భోజన కమిటీ బాధ్యులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాయత్రి బ్యాంక్ ఆధ్వర్యంలో చలివేంద్రం

కారేపల్లి: కారేపల్లి తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల ప్రాంగణంలో గాయత్రి కోఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఇల్లెందు బ్రాంచ్ మేనేజర్ భూక్యా సునీల్ బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాలయాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రవి, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

అంతరాయం లేని విద్యుత్ సరఫరా



బ్రేకర్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

వేంసూరు: వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని సత్తుపల్లి ఏడీఈ ప్రసాద్‌బాబు తెలిపారు. బుధవారం మండలంలోని భీరపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ టౌన్ ఫీడర్ బ్రేకర్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా ఏడీఈ మాట్లాడారు. భీరపల్లి, మొద్దులగూడెం, గూడూరు గ్రామాలకు అంతరాయం లేకుండా విద్యుత్ అందించేందుకు బ్రేకర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఏఈ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయండి..



మధిర: సరస్వతీదేవి పూజలో పాల్గొన్న భరత్ విద్యాసంస్థల బాధ్యులు



చింతకాని: పరీక్ష సామగ్రితో నేరడ ఉన్నత పాఠశాల విద్యార్థులు



బోనకల్: నృత్యం చేస్తున్న ముష్టికుంట్ల పాఠశాల విద్యార్థులు



ఏన్కూరు: నృత్యం చేస్తున్న విద్యార్థులు



ముదిగొండ: పరీక్ష సామగ్రి అందజేస్తున్న దృశ్యం



తల్లాడ: పరీక్ష సామగ్రితో విద్యార్థులు



వైరారూరల్: రెబ్బవరం పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందజేస్తున్న దృశ్యం

మధిర: పదో తరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని పలువురు సూచించారు. మధిర మండలం ఇల్లూరు జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్సెస్సీ విద్యార్థులకు శాఖమూడి రంగారావు బుధవారం జామెట్రీ బాక్స్‌లు, పరీక్ష ప్యాడ్లు అందజేయగా హెచ్ఎం రషీద్ మాట్లాడారు. ఉపాధ్యాయులు అబ్దుల్ భక్షి, చిలుకూరి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, మధిరలోని భరత్ టెక్నో స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులతో కలిసి సరస్వతీ దేవి పూజ నిర్వహించారు. భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, డైరెక్టర్ శీలం విద్యాలత, ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమతో పాటు కటికల రవీందర్ రెడ్డి, స్రవంతి, నాగరాజు, అజీమ్, పాషా, ప్రసాద్, త్రివేణి, భవాని పాల్గొన్నారు.

ఏన్కూరులో..

ఏన్కూరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏన్కూరు మండలం బురదరాఘవాపురం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సాగి సుజాత సూచించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడగా తల్లాడ కానిస్టేబుల్ శ్రీనివాసరావు పరీక్ష సామగ్రి అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ హేమలత, ఉపాధ్యాయులు రామారావు, శ్రీనివాసరావు, పుల్లయ్య, విజయశ్రీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే, ఏన్కూరు జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన వార్షికోత్సవం, ఎస్సెస్సీ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో హెచ్ఎం కూరాకుల సైదయ్య మాట్లాడగా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోనకల్‌లో..

బోనకల్: విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని బోనకల్ మండలం ముష్టికుంట్ల ఉన్నత పాఠశాల హెచ్ఎం భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో ఆమె మాట్లాడగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ఎస్సెస్సీ విద్యార్థులకు కాంగ్రెస్ నాయకుడు పిల్లలమర్రి నాగేశ్వరరావు, చిరునోముల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాగీ ఫౌండేషన్ అధ్యక్షుడు ముకేశ్ పరీక్ష సామగ్రి అందజేశారు.

చింతకానిలో..

చింతకాని: మండలంలోని నేరడ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య సమకూర్చిన పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. హెచ్ఎం రాయల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు చావా దుర్గాభవాని, చంద్రశేఖర్, భాగ్య, కృష్ణారావు, రామనర్సింహారావు, నర్సింహారావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో..

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు బుధవారం పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి అందించారు. ఎంఈఓ దామోదరప్రసాద్, ఇన్‌చార్జ్ హెచ్ఎం గిరిజారాణి, ఉపాధ్యాయులు శారదాదేవి, మురళీకృష్ణ, స్వరాజ్యలక్ష్మి, రత్నకుమారి, రామకృష్ణ, స్వామి, లాల్‌సయ్యద్, రామారావు, గోపాల్‌రావు, శ్రీదేవి పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ: మండలంలోని యడవల్లి జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, ఏపీపీ చైర్‌పర్సన్ పాల్గొన్నారు.

వైరా మండలంలో..

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరవగతి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు దొడ్డా వరప్రసాద్ రూ.5,500 విలువ గల వాటర్ బాటిళ్లు వితరణగా అందజేశారు. వెంకట్రావు, కిరణ్, లలిత, శ్రీనివాసరావు, వేదన, సూర్యప్రకాష్, నరసింహరావు, చంద్రశేఖర్, మోహన్‌రావు, భవాని, సర్వసతి, భాగ్యలక్ష్మీ, లక్ష్మీ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.